క్లుప్తంగా

కేఎల్ రావుకు నివాళి

కొయ్యలగూడెం : పద్మభూషణ్ కానూరి లక్ష్మణరావు 121వ జయంతి కార్యక్రమం కన్నాపురం రోడ్డులోని పీడబ్ల్యూడీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అగ్రికల్చర్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గంటా రాంబాబు కేఎల్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు, నాటి ప్రధాని నెహ్రూ మంత్రివర్గంలో కేంద్ర జలవనురుల శాఖ మంత్రిగా కేఎల్ రావు సేవలందించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేశారన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

కొయ్యలగూడెం : గుండెపోటుతో మృతి చెందిన అంకాలగూడెం గ్రామానికి చెందిన గంటా లక్ష్మీ శ్రీనివాస్ కుటుంబానికి తక్షణ సాయం సొమ్ము రూ.10 వేలను సర్పంచ్ కడకట్ల గడ్డియ్య ఆధ్వర్యంలో మండల కో–కన్వీనర్ తాడిగడప రామకృష్ణ అందజేశారు. వైఎస్సార్ బీమా పథకం కింద మొత్తం రూ.లక్ష వర్తిస్తుందని మిగిలిన సొమ్ము మూడు నెలలలో మృతుడి కుటుంబానికి అందజేయబడుతుందని వెల్ఫేర్ అసిస్టెంట్ డి.సుధీర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ మోపిదేవి వాసు, గ్రామ కార్యదర్శి జి ప్రసాద్, వలంటీర్ ఎం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో దీపార్చన



జంగారెడ్డిగూడెం : పట్టణంలోని శివాలయాల్లో శనివారం శనిత్రయోదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల ప్రధానార్చకులు ముక్కంటికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, బిల్వపత్రాలు, పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే నవగ్రహ పూజ, శనీశ్వరునికి తైలాభిషేకం తదితర పూజలు చేశారు. పట్టణంలోని బైనేరు శివాలయం, పంగిడిగూడెం రోడ్‌లోని శివాలయం, స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న శివాలయం, ఓంకారేశ్వరస్వామి వారి ఆలయాల్లో పరమేశ్వరుని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. కాగా సాయంత్రం హైస్కూల్ వద్ద ఉన్న శివాలయంలో అర్చకులు కేశవ శర్మ ఆధ్వర్యంలో దీపార్చన నిర్వహించారు.

జగనన్న సురక్షతో ఉచితంగా పౌర సేవలు



ద్వారకాతిరుమల : గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



బుట్టాయగూడెం : అర్హులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



చింతలపూడి : యండపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంబాబు నాయక్, ఏఎంసీ చైర్మన్ జానకీరెడ్డి

ద్వారకాతిరుమల : జగనన్న సురక్షతో ఉచితంగా పౌర సేవలు అందుతున్నాయని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని తిమ్మాపురంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొని మహిళలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఆ తరువాత సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే తలారి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో లబ్ధిదారులకు అమ్మఒడి మెగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, మండల సచివాలయల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, డీసీఎంఎస్ డైరెక్టర్ జీవీ కృష్ణారెడ్డి, సర్పంచ్ యర్రగొల్ల రజని, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

బుట్టాయగూడెం: జగనన్న సురక్ష పథకం ప్రజలకు శ్రీరామరక్ష అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని సీతప్పగూడెం సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్హులకు కుల ధృవీకరణ, రేషన్‌కార్డులు, ఆదాయం, తదితర సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, ఉపసర్పంచ్ సరియం చల్లయ్య, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, ఎంపీటీసీలు మొడియం వెంకమ్మ, గాలి దుర్గారావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనే సంకల్పంతో

జంగారెడ్డిగూడెం : వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనే సంకల్పంతో వివిధ రకాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం 5వ సచివాలయం పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

వేలేరుపాడు : తాట్కూరుగొమ్ములో నిర్వహించిన జగనన్న సురక్షలో ఆర్డీవో ఝాన్సీరాణి, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 293 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు తమకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందాలని కోరారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, సర్పంచ్ కట్టి ఉదయ్ కిరణ్, వైస్ సర్పంచ్ రాజా, వైస్ ఎంపీపీ కె.వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, కోఆప్షన్ మెంబర్ షౌకత్ హుస్సేన్, ఎంపీటీసీ కొమ్మరాజు రాంబాబు, మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

కొత్తపల్లిలో సురక్ష

లింగపాలెం : కొత్తపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్ రాజు, సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి వైఎస్సార్ సీపీ నాయకులు ధ్రువపత్రాలను అందజేశారు. రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొఠారి మోహన్, నాయకులు పొనగంటి గణేష్, మందలపు నరిశింహరావు, కె ఆనంద్, మండల ప్రత్యేకాధికారి ఏవీ ఆర్ గంగాధరబాబు, అధికారులు పాల్గొన్నారు.

గంగన్నగూడెంలో సురక్ష

కొయ్యలగూడెం : తహసీల్దార్ పి.నాగమణి ఆధ్వర్యంలో యర్రంపేట పంచాయతీ గంగన్నగూడెంలో జగనన్న సురక్ష శనివారం నిర్వహించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం తిమ్మనకుంట, కనకాద్రిపురం, గంగన్నగూడెం, గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఒక్కో ట్యాంకు రూ.16 లక్షలతో నిర్మించనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

పోలవరంలో సురక్ష

పోలవరం రూరల్ : పోలవరం గ్రామంలోని సచివాలయం–3 పరిధిలో శనివారం సర్పంచ్ పాడుం పుష్ప అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు అందజేశారు. జెడ్పీటీసీ కలుం హేమకుమారి, ఎంపీటీసీ యామల శ్రీదేవి, ఏఎంసీ డైరెక్టర్ దత్తి శ్రీదేవి, ఐటీడీఏ పీవో జీవీవీ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కుక్కునూరులో సురక్ష

కుక్కునూరు : అర్హులైన ఏ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందకుండా ఉండకూడదన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు పేర్కొన్నారు. కుక్కునూరు, గణపవరం సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష సర్వే నిర్వహించారు. అలాగే ఉప్పేరు సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పరవా రామిరెడ్డి, ఆవుల బాలక్రిష్టారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

చింతలపూడి : ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. యండపల్లి సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గతంలో సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రభుత్వ పథకాలు పొందాలని కోరారు. సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, జెడ్పీటీసీ ఎం నీరజాసుధాకర్, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, వైస్ ఎంపీపీ గుత్తా కిషోర్, మండల ప్రత్యేక అధికారి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం

కూతురిలా ఆదుకుంటుంది



ధ్రువీకరణ పత్రాలు, బ్రోచర్ అందజేస్తున్న వలంటీర్ విజయ

నా పేరు నల్లమిల్లి సత్యం, మాది కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామం. కొన్నేళ్లుగా అనారోగ్యంతో కాళ్లు పనిచేయక మంచానికే పరిమితమయ్యాను. నా భార్య నేను తప్ప నాకు ఎవరు లేకపోవడంతో మా వలంటీర్ విజయ ప్రభుత్వం నుంచి మాకు వచ్చే అన్ని పథకాలు అందిస్తూ మాకు సహాయ సహకారాలు అందిస్తోంది. నన్ను నా భార్యను కూతురిలా ఆదుకుంటుంది.

సేవ చేసే అవకాశం లభించింది



కరోనా సమయంలో సేవలు అందిస్తున్న వలంటీర్ దేవాబత్తుల స్వప్న

నా పేరు దేవాబత్తుల స్వప్న. పోలవరం సచివాలయం–1 పరిధిలో వలంటీర్‌గా సేవలందిస్తున్నాను. నా పరిధిలోని 50 కుటుంబాలకు కరోనా సమయంలో కూడా సేవలు అందించా. రోగులకు అవసరమైన మందులను ఏఎన్ఎంలతో కలిసి అందజేశాను. పింఛన్‌లు కూడా సమయానికి అందించా. వలంటీర్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు దక్కింది.

పథకాలు మాకు అందజేస్తోంది



మా వార్డుకు సంబంధించిన వలంటీర్ జాస్మిన్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను నాకు, నా కుటుంబసభ్యులకు వివరించడంతో పాటు అవి మాకు అందేలా చూస్తోంది. సొంత మనిషిలా చేదోడుగా ఉంటోంది. మా వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా ముందుకు వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. వలంటీర్ వ్యవస్థ ఎల్లప్పుడూ కొనసాగాలి.

– మద్రి మంగ, 8వ వార్డు, జంగారెడ్డిగూడెం

ఆనందంగా ఉంది



నా పేరు మేడంకి అశోక్. మాది కామవరపుకోట. బీటెక్ వరకు పూర్తి చేసి గ్రామంలో సొంతంగా హోటల్ వ్యాపారం చేస్తూ.. కామవరపుకోట సచివాలయం –2లో వలంటీర్‌గా పనిచేస్తున్నాను. సీఎం జగన్‌ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అందిస్తున్న పథకాలను ప్రజలకు అందించడం ఆనందంగా ఉంది. ప్రతి నెలా మొదటి తేదీనే పింఛన్ అందించేటప్పుడు వృద్ధులు, వికలాంగులు గతంలో ఎన్నడు లేనివిధంగా ఎంతో ఆనందంతో నాకు కృతజ్ఞతలు చెబుతున్నారు.

మహిళాభివృద్ధికి వైఎస్సార్ సీపీ తోడ్పాటు



అర్బన్ మార్కెట్ మాల్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

జంగారెడ్డిగూడెం : మహిళలు వారు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అర్బన్ మార్కెట్ ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళా వికాసానికి తోడ్పాడును అందిస్తోందన్నారు అర్బన్ మార్కెట్ ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్‌ద్వారా అమ్ముకునే వెసులుబాటు కులుగుతుందన్నారు. అలాగే ఖాతాదారునికి కూడా నేరుగా ఇంటి వద్దకే వచ్చి సరుకు డెలివరీ చేస్తారని తెలిపారు. పట్టణ మిషన్ కో–ఆర్డినేటర్ పి.నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షులు వీపీఎన్ చంద్రరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చనమాల శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు గిరిబాబు గౌడ్, బత్తిన చిన్న, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పట్టణంలో 25వ వార్డులో రూ. 12 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి శనివారం పరిశీలించారు. అలాగే పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నాసిరకంగా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

- చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా
- సీతానగరంలో గడపగడపకు మన ప్రభుత్వం



చింతలపూడి : సీతానగరంలో వృద్ధునికి సంక్షేమ లబ్ధి బ్రోచర్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



బుట్టాయగూడెం : ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

చింతలపూడి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి నిరుపేద ఇంట్లో సంక్షేమం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. సీతానగరం పంచాయతీలో శనివారం రెండోరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీటీసీ కలకొండ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా గడపగడపకు వెళ్లి మహిళలను, వృద్ధులను పలకరించి నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న లబ్ధిపై ఆరా తీశారు. పింఛన్లు, రైతు భరోసా, సున్నావడ్డీ, అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై గ్రామస్తులు ఇచ్చిన అర్జీలు, వినతులను ఆయన స్వీకరించారు. సీసీ రహదారులు కావాలని గ్రామస్తులు కోరగా గతంలో సీతానగరం పంచాయతీకి రెండు కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయం మల్లేశ్వరి, మండల పరిషత్ చీఫ్ విప్ కె.రామారావు, దన్నపనేని శ్యామ్ సుందర్‌రావు, చింతంపల్లి సర్పంచ్ తాంద్ర రామకష్ణ, సొసైటీ అధ్యక్షుడు త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సీహెచ్ నాగేశ్వరరావు, అలవాల బాబు, హనుమ, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పుల నాగేశ్వరరావు, ఎం.దిలీప్, ఎస్.దుర్గారావు, జంగా చెన్నకేశవరెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : అర్హత గల ప్రతి గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. సీతప్పగూడెంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరికే దక్కుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం సుమారు రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్‌ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ మొడియం రామలక్ష్మి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి,గగ్గలోతు మోహన్‌రావు, పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, ఉప సర్పంచ్ సరియం చల్లయ్య, ఎంపీటీసీలు మొడియం వెంకమ్మ, గాలి దుర్గారావు, సర్పంచులు తెల్లం వెంకటలక్ష్మి, బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్నబాబు, నాయకులు పాల్గొన్నారు.

వసతులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలి



విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలిస్తున్న జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వి

జంగారెడ్డిగూడెం : ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వి అన్నారు. స్థానిక ఉప్పలమెట్ట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం వసతి గృహాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో రాణించాలన్నారు. అనంతరం ఆమె భోజనశాల, వంట గదులు, విశ్రాంతి గదులు, టాయిలెట్స్‌ను పరిశీలించారు. జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

పోలవరం రూరల్ : పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇటికిలకోట, చేగొండిపల్లి ఆశ్రమ పాఠశాలలను తహసీల్దార్ బి.సుమతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం రుచి చూశారు. పాఠశాలల్లో వసతులపై, సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పోలవరం గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఐటీడీఏ పీవో జీవీవీ సత్యనారాయణ, ఎస్సీ బాలికల వసతిగృహంలో ఎంపీడీవో జి.శ్రీను, బోడిగూడెంలోని ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో తహసీల్దార్ బి.సుమతి శుక్రవారం రాత్రి బస చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. జ్వరాలు వస్తే వెంటనే విద్యార్థులను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు.

హాస్టల్‌లో డీఈవో బస

కొయ్యలగూడెం : ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని డీఈవో ఎస్‌వీ రవిసాగర్ 14వ తేదీ 11 గంటల ప్రాంతంలో సందర్శించి విద్యార్థులకు అందుకున్న వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వంటలు చేశారా లేదా అన్నది తెలుసుకొని విద్యార్థులు భోంచేసిన వివరాల గురించి వారిని అడిగారు. ఈ సందర్భంగా ఎంఈఓ జె.సురేష్ బాబుతో కలిసి ఆయన హాస్టల్లో రాత్రికి బస చేసి తిరిగి శనివారం ఉదయం హాస్టల్ విద్యార్థులకు అందుకున్న అల్పాహారాన్ని పరిశీలించి వెళ్లారు.

రోడ్డుపై పడిన భారీ వృక్షం తొలగింపు

టి.నరసాపురం : రోడ్డుకు అడ్డుగా పడిన భారీ మర్రి వృక్షాన్ని ప్రజాప్రతినిధులు, పోలీసులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మండలంలోని తిరుమలపేటలో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 100 సంవత్సరాలకు పైబడి వయసు ఉన్న భారీ మర్రివృక్షం వర్షానికి శనివారం ఉదయం నేలకొరిగింది. ఈ వృక్షం రోడ్డుకు అడ్డుగా పడడంతో జంగారెడ్డిగూడెం – చింతలపూడి రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. ఎంపీటీసీ దాకారపు శ్యామకుమారి సూరిబాబు, ఎస్సై కె.సతీష్‌కుమార్, ఆర్అండ్‌బీ సిబ్బంది వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో అడ్డుగా ఉన్న మర్రి చెట్టును మధ్యాహ్నం సమయానికి అడ్డు తొలగించారు. ఈ రహదారిలో రాకపోకలు పునరుద్ధరించారు.

విద్యాప్రోత్సాహకాల పంపిణీ

జంగారెడ్డిగూడెం : రోటరీ బాలికా విద్యా ప్రోత్సాహక కార్యక్రమంలో దాకారపు కృష్ణ వ్యక్తిగత కార్యాలయంలో శనివారం ఆరుగురు బాలికలకు విద్యా ప్రోత్సాహకాలను అందజేశారు. రోటరీ ఉపాధ్యక్షులు ఉడా రాంగోపాల్(గోపి), కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్, రొంగల దేవీప్రసాద్(కోకిల), దాకారపు కృష్ణ, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మాజీగూడెంలో రాస్తారోకో



ధర్మాజీగూడెం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఆక్రమణదారులు

లింగపాలెం : ధర్మాజీగూడెంలో ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలంలో ఉన్న ఆక్రమణల తొలగింపునకు శనివారం అధికారులు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆక్రమణ దారులు పెద్ద ఎత్తున చేరుకొని తొలగింపు కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. తాము కొన్నేళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, తమకు ఎటువంటి ఆధారం లేదని ఆక్రమణదారులు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తొలగింపులు నిలుపుదల చేయాలంటూ ఆక్రమణదారులు ధర్మాజీగూడెం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్‌రాజు, మాజీ సర్పంచ్, సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్ జోక్యం చేసుకొని స్థానిక ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఎంపీ కోటగిరి శ్రీధర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. వారు జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడడంతో ప్రస్తుతానికి ఆక్రమణలు తొలగింపును నిలిపివేశారు. అయితే త్వరలో ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని తహసీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ గారపాటి బుజ్జియ్య, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైఎస్సార్ సీపీ నాయకులు కొత్తూరి రమేష్, నూతలపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా, Ph : 08829-271427

Website: www.dwarakatirumala.org e-mail: eo_dwarakatirumala@yahoo.co.in

File No.REV65/19/2023-SUPDT(C2), Dt: 13.07.2023 — షార్ట్ టెండర్ వేలము ప్రకటన

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల, ఏలూరు జిల్లా, లీజెస్ విభాగము, ఈ దిగువ పట్టికలో తెల్పిన ఐటమ్‌నకు ది. 26.07.2023 న రంగాపురం గ్రామంలో గల వేంచేసియున్న శ్రీ భూనీళా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద ఉ.గం.11.00ల నుండి బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర.సం	లైసెన్సు వివరము	కాల పరిమితి	ధరావతు
1.	శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు దత్తత దేవాలయమైన రంగాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూనీళా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద గల పాపు సెందు కొబ్బరి కాయలు మరియు పూజాద్రవ్యములు అమ్ముకొనుటకు, కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొను మరియు దేవలయ ప్రాంగణంలో గల సుమారు 15 కొబ్బరి చెట్ల ఫలసాయం పొందు హక్కునకు.	అప్పగించిన తేది నుండి రెండు సంవత్సరముల కాలమునకు	రూ. 25,000/-

1) పాటదారులు ఆధార్ కార్డు సమర్పించి మాత్రమే బహిరంగ వేలములో పాల్గొనవలెను.

గమనిక : ఇతర వివరముల కొరకు ఈ కార్యాలయము పనిచేయు వేళలలో లీజెస్ విభాగము వారిని సంప్రదించగలరు. ఫోన్ నెంబర్లు, 08829-271427, 8143682822, 9394363555, 9966197068

శ్రీ ఎస్ వి సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త — వి.త్రినాథరావు, కార్యనిర్వహణాధికారి